# దొంగ... దొంగ... దొంగ

శ్రీ జి. వి. జి. [illegible]

ఆ వేళ గోపీకి పర్వదినం. అన్నయ్య పెళ్లికి బెంగుళూరికి, అమ్మా, నాన్నా అన్నయ్యా చెల్లాయీ తనూ, రైల్లో కూర్చొని తమాషాగా కబుర్లు చెప్పుకుంటూ ప్రయాణం చేయబోతూ వుంటే పండగ కాక మరేమిటీ?

ఇంట్లో వాళ్లు అందరూ ప్రయాణానికి సిద్ధమవుతున్నారు, అందరికీ చేతినిండా పని. గోపీకి మాత్రం ఏం చేయటానికీ తోచటం లేదు-కాలు కాలిన పిల్లిలాగా, ఇంట్లోనించి బయటికీ బయటనించి ఇంట్లోకీ తిరుగుతున్నాడు. ఐనా, అప్పుడప్పుడూ ఈ హడావిడి అంతా ఎంతో పెద్ద ఎత్తున జరుగుతూన్నట్లు, అందులో తానూ పాల్గొని మహా అలసి పోయినట్లూ మొహం పెట్టేస్తున్నాడు. ఇలాంటి సంతోష సమయంలో ఏం చేయటమా అని ఆలోచిస్తూ వీధి అరుగు మీద కూర్చున్నాడు.

ఉన్నట్లుండి "దొంగ...దొంగ... పట్టుకోండి పట్టుకోండి!!" అంటూ కొంతమంది ఒక వ్యక్తిని వీధినిబడి తరుము కొస్తున్నారు. ఆ దొంగ వచ్చే సరికే పదిమందీ పోగై వాణ్ణి గోపీ వాళ్ల ఇంటి ఎదుట పట్టేసి, ఎవరిచేతి దురద తీరేదాకా, వారు ఆదొంగను కొట్టేశారు.

ఈ తమాషా అంతా చూస్తూన్న గోపీకి ఏమనిపించిందో ఏమోకానీ, చివాలున లేచివచ్చి నలుగురూ పట్టుకొని కొట్తూవున్న ఆదొంగను అందరి చేతుల సందుగుండా తనూ చేతిని పోనిచ్చి, ఎలాగో సాహసించి మెల్లిగా ఓగుద్దు గుద్దాడు. ఆ సంతోషంతో మెల్లగా మరోగుద్దు గుద్దాడు.

అందరూ కొట్టిన దెబ్బలకు ఆదొంగకు ముక్కులో నుంచీ, నోటిలో నుంచీ రక్తం కారిపోతోంది. కొన ఊపిరితో వున్న ఆదొంగ, గోపీ రెండోసారి కొట్టినప్పుడు మాత్రం కళ్లు తెరిచి వాడి



మోళీచేసే వాళ్లిద్దరు ఒక చోట తారసిల్లారు. ఒకరికొకరు పరిచయమై బాగా ఒక గంటసేపు ఆమాటా యీమాట మాట్లాడు కొంటూ వుండగా, వాళ్లల్లోఒకడు సిగరెట్ పెట్టెకోసం జేబులు తడుము కొన్నాడు, సంచీ వెదికాడు. ఎక్కడా కనిపించ లేదు.

"మాడూ! రెండో వాడి మనస్సులో ఏముందో నీకు తెలుస్తుంది కదా! ఆ సిగరెట్టు పెట్టె ఎక్కడ పెట్టానో కాస్త జ్ఞాపకం చేద్దూ!" అని అడిగాడు.

"ఊఁ! అయితే...ఆపాముల బుట్టలో వుంది చూడు."

పాముల బుట్ట తెరిచాడు. అందులో అగ్గిపెట్ట వుంది.

"ఇదేమిటిది? ఇది సిగరెట్ పెట్టెకాదే?" అన్నాడు మొదటి మోళీవాడు.

"నీకు కనికట్టు విద్య వచ్చుగా, దాన్నే సిగరెట్ పెట్టెగా మార్చెయ్" అని సలహా యిచ్చాడు రెండో మోళీవాడు.

# దొంగ....దొంగ....దొంగ

వైపు ఓ మాదిరి ఓరచూపు చూశాడు. గోపీ గుండె అదిరి పోయింది. ఆదొంగ, వాడి వాలకం, ఆ ఎర్రని కళ్లు, ఆచూపు వాడి మనస్సులో నిలిచిపోయి ఏదో భయం ముంచుకు వచ్చింది గోపీకి.

అందరూ కలసి ఆదొంగను చేతులు వెనక్కి విరిచికట్టి పోలీసు స్టేషనుకు లాక్కొని వెళ్ళిపోతూ న్నారు. గోపీ మాత్రం ఇంకా అక్కడే నిలుచొని ఆలోచిస్తూ న్నాడు. "అందరూ చితగ గొట్టూంటే, వాళ్లవంక తల ఎత్తి అయినా చూడనివాడు నాఒక్కడి వైపు మాత్రం అలా ఎందుకు చూశాడు?...ఇంతకీ వాడు దొంగ తనం చేయటం మాత్రం తప్పు కదూ? అందుకు వాడ్ని అందరూ కొట్టూంటే నేనూ కొట్టాను. ఇందులో తప్పేముందీ? మరి అయితే వాడు నావంక అలా చూడ టంలో అర్ధమేమయి వుంటుందీ? బహుశః నేను కొట్టినందుకు, 'ఇంత చిన్న పిల్లవాడు కూడా నన్ను కొట్టాడు కదా' అని వాడికి కోపం వచ్చింది కాబోలు...అట్లాగయితే నన్ను బాగా గుర్తు పెట్టుకొని జైలునించి విడుదలై రాగానే దారిలో ఎక్కడ నేను కనిపించినా నన్ను పట్టుకు చితగొట్తాడేమో?"

ఈ ఆలోచన వాడి మనస్సులోకి రాగానే గోపీ ఆపాద మస్తకం కంపించిపోయాడు. దొంగను కొట్ట కుండా వున్నా ఎంత బాగుండి పోను అనుకొన్నాడు. రోడ్డు మధ్యన నిలుచొనున్న గోపీని చూసి "ఇదేమిట్రా, నడి బజారులో నిలుచొనున్నావ్? నీకేమైనా మతి పోయిందా ఏం? దర్జీవాడు కొత్త బట్టలు తెచ్చాడు; తొడుక్కొని చూతువురా" అని వీధి గుమ్మంలో నుంచే కేకేశాడు వాళ్ల అన్న.

మామూలుగా అయితే ఆమాటకు ఎగిరి గంతేసి వెళ్లాల్సిన గోపీ, ఇప్పుడు కాళ్లీడ్చు కుంటూ వెళ్ళాడు అన్నదగ్గరికి.

"అదేమిట్రా అలా వున్నావ్" అని అన్న అడిగాడు.

"అబ్బే...ఏమీ లేదే" అని బెదురుతూ జవాబిచ్చాడు గోపీ.

అసలే అన్నయ్య అసాధ్యుడు. ఈ సంగతి అన్నయ్యతో చెప్తే, ఇహ వచ్చిన వాళ్లందరి ఎదుటా తనని వేళాకోళం చేసి ఏడిపిస్తాడు. అంచేత అతడితో మాట మాత్ర మైనా చెప్పకుండా తల వొంచుకొని సరాసరిఇంట్లోకి వెళ్లిపోయాడుగోపి.

"ఎక్కడి కెళ్లావురా, యింత సేపు? ఇలారా...ఇవి తొడుక్కొని చూడు" సరిపోతాయో లేదో" అని కేకేసింది వాళ్లఅమ్మ. గోపీ ఆమె దగ్గరికెళ్లి నిలుచున్నాడు. వాడికి షర్టు తొడుగుతూ వుండగా ఆవిడ చేతికి వాడి వళ్లు తగిలింది. "ఇదేమిటి? వొళ్లు వేడిగా వుందేం? ...జ్వరమేమైనా వచ్చిందా ఏం?" అని విస్తుపోయింది. అదంతా గోపీకేం తెలుసు? గోపీ అవస్త వాళ్లకు మాత్రం ఏం తెలుసు?

"వెళ్ళి కాస్సేపు పడుకోరా. శుభమా అని రాత్రికి ప్రయాణం పెట్టుకొని ఇంతలో ఇదేమిటిరా!" అంటూ గోపీవాళ్ల అమ్మ కంగారు పడ్డది.

గోపీకి తల తిరిగిపోతోంది. వెళ్లి మంచం మీద పడుకున్నాడు. తలలో ఏదో పోటుకూడా ప్రారంభమైంది. ఎంతసేపూ ఆదొంగ గురించిన పాడు ఆలోచనలేవస్తున్నాయి. కళ్లు ఎంత గట్టిగా మూసుకున్నా ఆదొంగా, వాడిచూపులు కనిపించకుండా పోవటంలేదు.

ఎప్పుడు కన్నుమూశాడో ఏమో కానీ, సాయంత్రం వాళ్ళ నాన్న వచ్చి "ఇప్పుడెలా వుందిరా" అని వొంటిమీద చెయ్యివేసి చూసే వరకూ గోపీకి మెళుకువే రాలేదు.

అమ్మ కాఫీ తెచ్చియిచ్చింది. తాగి వెంటనే వాంతి చేసుకున్నాడు. ఉన్నట్లుండి వీడికి యీ జ్వరమెలా వచ్చిందా అని అందరూ ఆశ్చర్య పోతున్నారు.

"ఊఁ... వాడి బట్టలూ, అవీ తీసుకొన్నారా; బండికి వేళయిపోతోంది?" అని లేచి పోబోయాడు గోపీ వాళ్లనాన్న.

"నాన్నా" అని బలహీనంగా మూల్గాడు గోపీ.

"ఏంరా?"

"దొంగతనం చేసిన వాళ్లని, ఎన్ని నెలలు జైల్లో పెడ్తారు నాన్నా?" తడబడే గొంతుకతో ప్రశ్నించాడు గోపీ.

"ఏం? ఇప్పుడా సంగతెందుకూ? కొంప దీసి నువ్వెక్కడా దొంగతనం చేయలేదు కదా?" అని తిరుగు ప్రశ్న వేశాడు నాన్న.

"ఎబ్బే లేదు! ఊర్కే-అడిగా" అని వూరుకున్నాడు గోపీ. ఆ ప్రశ్నను ఎందుకు అడిగితినా అనిపించింది గోపీకి.

"ముందుకు వెళ్ళినవాడు ఇంకా రాలేదేమి-వేళయిపోతోంది" అని తొందర చేస్తూ అక్కడ్నించి వెళ్లిపోయాడు గోపి తండ్రి.

గోపీకి మాత్రం కళ్లు మూసుకున్నా తెరిచినా ఆదొంగే కనిపిస్తున్నాడు.

రైలు ఏదో వంతెన మీదగా పోతోంది. ఆచప్పుడుకి త్రుళ్లిపడి కళ్లు తెరిచాడు గోపీ. అంతవరకూ తాను రైల్లో ప్రయాణం చేస్తున్నాడన్న విషయం గోపీకి తెలియనే తెలియదు. ఇప్పుడు వొంట్లో భారం



S. 200-50 TL.

# ★ దొంగ....దొంగ....దొంగ ★

తగ్గి ఏదో కాస్త తేలికగా ఉన్నట్లు తోచింది.

గోపీ నాన్న వాడి దగ్గరికొచ్చి వొంటిమీద చెయ్యివేసి చూసి "కాస్త తగ్గింది పర్వాలేదు" అని వాడి మెడవరకూ శాలువా కప్పి, గోపీ అన్నదగ్గరి కెళ్ళి "నేను కూడా కాసేపు కళ్లు మూస్తాను. పైనవుండే ఆసూట్ కేస్ జాగ్రతగా చూస్తు వుంటావా? వొళ్లు మరచి నిద్రపోయేవుసుమా!" అని ఆవలిస్తూ పరుపు చుట్టమీద తల ఆనించి కళ్లు మూశారు.

గోపీకి వొళ్లాంతా చెమట పట్టేసింది. కాళ్లతో శాలవ తన్నేసి, మెల్లగా అటు చూశాడు.

అమ్మ నోరు తెరుచుకొని నిద్రోతూంది. అమ్మ తొడమీద పడుకొని చెల్లాయి గాఢ నిద్రలో వుంది. నాన్న అప్పుడే గుర్రు పెట్టున్నారు. అన్నయ్య నోరు తెరిచి పెద్దగా ఆవులిస్తూ, కునుకుపాట్లు పడుతూన్నాడు. అతని ప్రక్కన ఎవరో పెద్దమనిషి పైపు త్రాగుతూ పేపరు చదువుకొంటున్నాడు. అంతే-ఆపెట్టెలో ఇంకెవరూ లేరు.

అప్రయత్నంగా పైకేసి చూశాడు గోపీ. అక్కడ "దొంగలున్నారు జాగ్రత" అని వ్రాసి వుంది. అది కంటబడే సరికి గోపీ బుల్లి మెదడులో మళ్ళీ పోటు ఆరంభమైంది. ఆవేళ మధ్యాహ్నం జరిగిన సంఘటన మళ్ళీ గుర్తుకొచ్చింది. ఆదొంగను ఆరునెలల తర్వాత జైలునించి విడుదల చేసినట్లూ, ఒకరోజు తాను బడినించి ఇంటికి వస్తూండగా, దారిలో ఆదొంగ తనను పట్టుకొని మెడ నలిపి పారవేస్తున్నట్లూ ఏమిటేమిటో కలలా వచ్చింది.

"అమ్మోవ్...దొంగ దొంగ" అని గావుకేక పెట్టేశాడు. రైలు ఒక్క కుదుపు కుదిపి ఏదో స్టేషనులో ఆగిపోయింది. గోపీ వేసిన కేకకు ఆ పెట్టెలోని వారందరూ త్రుళ్లిపడి లేచారు. ఇవన్నీ ఒకేసారి జరిగిపోయాయ్.

జారిపోయే పంచెను సర్దుకుంటూ గోపీ దగ్గరకు పరుగెత్తుకొని వచ్చి "దొంగా? — ఎక్కడ్రా?" అని ప్రశ్నించారు గోపీ నాన్న.

గోపీ అన్నకు ఏమీ అర్థంగాక తికమకలు పడుతూ, పైన పెట్టిన సూట్ కేస్ కోసం చూశాడు. అది అక్కడలేదు! గభాలున లేచి కంపార్ట్మెంట్ దిగి, స్టేషనులోకి పరుగెత్తాడు, చీకటిని చీల్చుకొంటూ.

ఇదంతా తెల్లబోయి చూస్తూన్న గోపీ అమ్మ "భయపడ్డాడేమో నండీ. కలవరించి వుంటాడు" అన్నది.

"కలవరించేదేమిటే, నీమొహం! మన సూట్ కేస్ ఏమయిందీ...? అన్నయ్య ప్రక్కన కూర్చొనుండిన ఆసూట్ వాలా ఏమయ్యాడ్రా" అని గోపీ కేసి చూస్తూ గర్జించాడు వాళ్ళ నాన్న.

"అసలే జ్వరమొచ్చి వొళ్లు తెలియక పడివుంటే వాడ్నడుగుతారేమిటండీ?" వాళ్ల అమ్మ గోపీని వెనక వేసుకు రాబోయింది.

"ఏడవలేక పోయారు. అందరూ దద్దమ్మలే! నేను ఇంటి దగ్గరే చెప్పా—ఆ సూట్ కేస్ మీద ఓకన్నేసి వుంచమని. ఎవళ్లమటుకు వాళ్లు ఒళ్లు ఎగరకుండా నిద్రకు పడ్డారు. పెళ్లికోసం కొన్న చీరలూ, నగలూఅన్నీ ఆపెట్టిలోనే పెట్టాను. ఇప్పుడు అమ్మా, కొడుకూ యిద్దరూ ఒకరితల ఒకరు పట్టుకొని ఏడ్వండి-అక్కడికి పోయింతర్వాత ఏం చేస్తారో? దొరికారు-త్రాష్టాలు!" అని పెద్దగా కేకెట్టున్నాడు గోపీ నాన్న.

కొంత సేపటికి రొప్పుతూ రోజుతూ గోపీఅన్న పరుగెత్తుకొని పెట్టిలోకి వచ్చాడు. "సూట్ కేస్ దొరికింది నాన్నా. దొంగకూడా దొరికాడు. ఆ వెధవే - ఇక్కడ యింతసేపు నా ప్రక్కన కూర్చో లేదూ? ఆ 'జంటిల్ మన్' ఆసూటూ, ఆ వాలకమూ చూడబోతే ఏదో పెద్దమనిషిలా వున్నాడు. ఈ స్టేషనులో అప్పటికప్పుడే బండి దిగిపోయి, నేవెళ్లే సమయానికి గేటుగుండా పోబోతూన్నాడు. నేను వెళ్లి గట్టిగాపట్టుకొని పెద్దగా కేక పెట్టేశాను అంతే! అందరూ వచ్చి పట్టుకున్నారు... నాన్నా! నువ్విప్పుడు బండిదిగి రావాలి. మనం రిపోర్ట్ ఇచ్చి వచ్చేటంత వరకూ బండి కదలదు" అంటూ గుక్క తిప్పుకోకుండా చెప్పేసి, నాన్నను పిల్చుకొని పోతూంటే "త్వరగా వచ్చేయండి.

(58-వ పేజీ చూడండి)

## ★ గోడమీద బొమ్మ ★

పౌరుషం మరింత రెచ్చించటానికి తగ్గట్టుగా, "పెద్దనాయకులే అంటున్నారోయ్. వాళ్ళ తప్పేమివుంది? ఈ కుచేల సంతానాన్ని నివ్వకని, అప్రయోజకుల్ని చేసి ప్రభుత్వం నెత్తిన పడేస్తున్నావుగా కూడా గుడ్డికి!"

కిష్టయ్య వుద్రేకంతో కుర్చీమీదనుంచి సగం లేచి అన్నాడు "కాకాకి పిల్ల కా-కికి ముద్దు మధ్య నీ-నీకెందుకు—ని-నిన్న అప్పుకువస్తే శే-శేరుబియ్యం యిచ్చావు కాదు."

"మే మే బ్లాక్ మార్కెట్ లో కొంటూంటే"

"దొంగచాటున ట్రంకు పెట్టిల్లో మీ-మీవూరునుంచి బియ్యం తెచ్చి మూ-మూడుపూటలా మెక్కుతున్నావే."

"అప్పు అడిగినవెంటనే యివ్వలేదని యేమైనా అంటావుటే"

"తి-తిని లేదంటే మహాపాపం. మీ-పొలాల్నించి తెచ్చుకో లేదూ?"

"ఆ పొలాలు నావంటే చెప్పుతో కొడ్తారు."

"అంతో యిమకేం. ఆ-ముసలాడు తర్వాత యే-యెవరివా యిరవై యెకరాలు?"

"నేనేం గడించాను? అందులో కొని ముట్టటానికి నాకేం హక్కుంది. అదంతా గడించినవాళ్లది. నేనే అప్పులతో వుంటే."

"అప్పులు" వెక్కిరించాడు కిష్టయ్య. "అప్పులు యెయెందుకొక్కావు? నా-నాలుగు వేలకి యిన్నూరెన్నూ—వ-వడ్డీలకు అప్పులిస్తుంటే." వెంకట్రావు నవ్వి, "చూడండీ! ఎంత నింద నెత్తిన వేస్తున్నాడో!, అంటాడు లెండి, ఏనాడైనా కూల్ గా తీసుకోవటం నాకలవాటే. మీకు తెలియదు కామోసు, వాడూ నేనూ యెలమంచిలిలో ఫోర్తు ఫారం కలిసి చదువుకున్నాం - ఏంరా అంతేనా?"

కిష్టయ్య కోపావేశంలో మాట్లాడలేకపోయాడు. ముసలాయన యింతవరకూ చూస్తూ, నవ్వుకుంటూనే చివరకు, వుద్రేకాన్ని చేతులు నులుపుకుంటూ అణచుకుంటున్న కిష్టయ్య వైపు చూచి, "నిజం! కిష్టయ్యా సంగతి విచారించతగ్గదే" అన్నారు. వెంకట్రావు లేచిపోతూ "నాసంగతీ అంతేనండీ" అన్నాడు.

రంగయ్యగారు నవ్వారుకాని, మరేం వ్యాఖ్యానం చెయ్యలేదు. "కిష్టయ్యా! నీతో ఒక విషయం మాట్లాడాలి. ఇలా వస్తావురా!" అన్నాడు వెంకట్రావు. ముసలాయనవద్ద సెలవు తీసుకుని కిష్టయ్య వెంకట్రావు ననుసరించాడు. (ఇంకా వుంది)

## దొంగ...దొంగ...దొంగ

(40-వ పేజీ తరువాయి)

నాకేదో భయంగా వుంది; ఇక్కడ ఇంకెవరూ లేరు" అని లేచివచ్చి గోపీ దగ్గర కూర్చుంది, తల నిమురుతూ, వాళ్ళమ్మ.

పెళ్లిలో అందరూ పని కట్టుకొని గోపీ దగ్గరకు వచ్చి చూసి పోతున్నారు. కొందరు ముద్దు పెట్టుకున్నారు. గోపీ వాళ్లమ్మ "వాడొక్కడు నిద్ర పోకుండా మేల్కొని, దొంగను చూసి అరిచాడు. లేకపోతే రెండు మూడు వేలు విలువచేసే నగలూ చీరలూ" అంటూ అందరి ఎదుటా గోపీని తెగ పొగడ నారంభించింది. గోపీ ఆనందానికి మేరయే లేదు. జ్వరం తగ్గి ఇప్పుడు హుషారుగావున్నాడు. నిన్న ఊళ్లో ఆదొంగను కొట్టటానికి మునుపు ఎంత ఉత్సాహంగా వున్నాడో అంతకంటే ఎక్కువ ఉత్సాహంగా ఉన్నాడు యిప్పుడు. కాదూ మరి; అంత ఆ పెళ్లి సందట్లోనూ ప్రతి ఒక్కరూ గోపీని గురించే మాట్లాడుతున్నారాయెను! వాడి వంకే చూస్తున్నారు.

ఆ వేళ సాయంత్రం గోపీ క్రొత్త వదిన, పెళ్లి పందిరిలో తిరుగుతూన్న గోపీని చాటుగా పిలిచి "దొంగా-దొంగా' అని అరిచావుటగా" అంది-గోపీ బుగ్గలు మెల్లగా నిమురుతూ. ఆమాత్రానికే ఎగిరి అక్కడే మూడు పల్టీలు కొట్టుదామా అనిపించింది గోపీకి. అసలే సంతోషంతో వాడు వుక్కిరిబిక్కిరి అవుతూ వుంటే వాడి నోట్లో ఒక్క లడ్డు దూర్చి వెళ్లిపోయింది వాడి కొత్త వొదిన.

"రక్షించావురా నాతండ్రీ. మా మానం నిలబెట్టావు" అంటూ ఒక చిన్న రిస్టువాచ్ ని గోపీకి ప్రెజంట్ చేశారు వాళ్లనాన్న.

"నాన్నా! ఆదొంగను ఎన్ని నెలలు జైల్లో వేస్తారు" అంటూ ఎంతో కుతూహలంగా అడిగాడు గోపీ.

"బాగా మూడునాలుగేళ్లు శిక్ష పడవచ్చు... కాకపోయినా ఆరితేరిన ఘటంలావున్నాడు. ఇదివరకే నాలుగయిదు సార్లు జైలుకు వెళ్లివచ్చిన వాడేనట" అన్నారు గోపీ తండ్రి.

గోపీకి పెద్దబరువు దింపినట్లుంది మొన్న మధ్యాహ్నం తన ఊళ్లో తను కొట్టిన ఆదొంగకు కూడా మూడు నాలుగేళ్ల శిక్ష వేస్తారు. ఈలోగా తను బాగా ఎదిగి పెద్దవాడై మారిపోతాడు. అప్పుడు ఆదొంగ తనను ఎలా పోల్చుకో గలడూ! అథవా పోల్చుకొన్నా, తాను అప్పటికే పెద్దవాడౌతాడుగా. ఇంక వాడు ఎలా కొట్తాడు? ఇలా వూహించుకొంటూ చంకలుకొట్టుకొని గంతులువేశాడు.

★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt Mdr a